


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 05-11-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 46 సంచిక : 46 పేజీలు : 09 వెల : 1 రూపాయి

## ప్రధాన మంత్రి, సీఎం పర్యటన పై సమీక్ష



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): విశాఖ నగరంలో ఈ నెల 11,12 తేదీల్లో ప్రధాని నరేంద్రమోదీ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన,బహిరంగా సభ ఎర్పాట్లపై పార్టీ నాయకులతో వైస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 12న ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో జరగనున్న ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు.శుక్రవారం మద్దిలపాలెం పార్టీ నగర కార్యలయలో ఎంపి విజయసాయిరెడ్డి,ఉమ్మడి విశాఖ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపి మాదవి, మాజీమంత్రి అవంతి శ్రీనివాస్,ఎమ్మెల్యేల బాగ్యలక్ష్మి, అదీప్ రాజ్, శెట్ట పాల్గుణ, తిప్పాలనాగిరెడ్డి,ఎమ్మెల్సీల వరుదు కాళ్యాణి,వంశీకృష్టయాదవ్ తదితరలు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

**శ్రీ విశాఖ శారదా పీఠాన్ని సందర్శించిన ఎంపి విజయసాయిరెడ్డి**

శ్రీ విశాఖ శారదా పీఠాన్ని శుక్రవారం నాడు ఎంపి విజయసాయిరెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన ఆశ్రమంలో రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పీఠాధిపతి పూజ్య శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఎంపి విజయసాయి రెడ్డితో పాటుగా ఎమ్మెల్యే అదీప్ రాజ్,ఎమ్మెల్సీ వంశీకృష్టయాదవ్,పార్టీ నాయకుడు అప్పాలనాయుడు వున్నారు.

# పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### రూ.270 కోట్లతో టెక్ మహీంద్రా గ్రూప్ ఇథనాల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తూర్పుగోదావరి, (విజయభాను న్యూస్) : గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వద్ద సుమారు రూ.270 కోట్లతో అసాగో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టెక్ మహీంద్ర సీఈఓ సీపీ గుర్నానీ, ఆశీష్.. మంత్రులు గుడివాడ అమర్ నాథ్,తానేటి వనిత, దాడిశెట్టి రాజా, వేణుగోపాలకృష్ణ, ఎంపీలు భరత్ రామ్ , అనురాధ,వంగా గీతా, ఎమ్మెల్యేలు జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు.

శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. 'దేవుడి దయతో ఈ రోజు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ ప్రాంతానికి మంచి చేసే ప్లాంట్ రాబోతోంది. రూ.270 కోట్లతో టెక్ మహీంద్రా గ్రూప్ ఇథనాల్‌ను ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. పరిశ్రముల నెలకొల్పేందుకు ఏపీ మంచి వాతావరణం ఉంది. కేవలం ఆరు నెలల కాలంలోనే అనుమతులు మంజూరు చేసి.. ఈ రోజు భూమి పూజ కూడా చేశాం. 2లక్షల లీటర్ల సామర్థ్యంతో ప్లాంట్ రాబోతుంది. ప్లాంట్ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. బ్రోకెన్ రైస్‌తో ప్లాంట్‌లో ఇథనాల్ తయారీ చేస్తారు. ప్లాంట్‌తో పాటు బైప్రొడక్ట్ కింద పశువుల దాణా, చేపల మేతకు ఉపయోగపడే ప్రోటీన్ ఫీడ్ కూడా అందుబాటులోకి వస్తుంది. రంగు మారిన ధాన్యానికి కూడా మంచి ధర లభిస్తుంది' అని సీఎం జగన్ అన్నారు. కాగా, రాజమహేంద్రవరానికి సమీపంలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లో 20 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ యూనిట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్ల బయో ఇథనాల్ ఉత్పత్తి అవుతుంది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 100 మందికి, పరోక్షంగా 400 మందికి ఉపాధి లభించనుంది. ముడిచమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతోపాటు హరిత ఇంధన వినియోగం పెంచడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యంగా 2025-26 నాటికి ప్రతి లీటరు పెట్రోల్‌లో 20 శాతం బయో ఇథనాల్ మిశ్రమం కలపడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం

తరువాయి 2లో..

## చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి..

### నందిగామలో ఉద్రిక్తత



నందిగామ: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా నందిగామ పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. 'బాదుడే బాదుడు' నిరసన రోడ్‌షో నిర్వహిస్తున్న చంద్రబాబు కాన్వాయ్‌పై

తరువాయి 2లో..

## కూల్చివేతల ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుంది



అమరావతి, (విజయభాను న్యూస్) : కూల్చివేతలతో పరిపాలన ప్రారంభించిన వైకాపా ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో రోడ్ల విస్తరణ పేరుతో ఇళ్ల కూల్చివేయటంపై పవన్ మండిపడ్డారు. జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చినందుకే గ్రామస్థులపై ప్రభుత్వం కక్ష కట్టిందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఓటు వేయనివారు శత్రువులన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. వైకాపాకి ఓట్లేసిన 49.95 శాతం మందికి మాత్రమే పాలకులం అన్నట్లుగా తీరు ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు పవన్ ప్రకటన విడుదల చేశారు. "ఇప్పటం గ్రామంలో ఇప్పటికే

తరువాయి 2లో..

## జ్ఞానాన్ని నిత్యజీవితంలో అణ్వయించాలి

*యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ ఆశ్వని వోలిటి ఏయూ ను సంర్శించిన అమెరికా వర్సిటీ ప్రతినిధులు*



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : తరగతిగదిలో పొందిన జ్ఞానాన్ని నిత్య జీవితంలో అణ్వయించడం ఎంతో అవసరమని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ డాక్టర్ ఆశ్వని కె వోలిటి అన్నారు. శుక్రవారం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి, వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అశ్వని వోలేటి అమెరికాలో ప్రముఖ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా నియ మితులు కావడం పట్ల వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేసి, సత్కరించారు. అనంతరం పాలక మండలి సమావేశ మందిరంలో రెండు విశ్వవిద్యాలయాల ప్రతినిధుల బృందం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశ్విని వోలేటి మాట్లాడుతూ జ్ఞానాన్ని అనువర్తింపచేయడం ఎంతో అవసరమని, ఏయూ ఈ బాధ్యతను సమర్ధవంతంగా

తరువాయి 2లో..

### 10 సంవత్సరాలకు ఒకసారి

## ఆధార్ అప్డేట్ తప్పనిసరి

### -జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సచివాలయ వ్యవస్థ ద్వారా అందించే ప్రతి సర్వీస్ ఆధార్ తో ముడిపడి ఉన్నందున, ప్రతి ఒక్కరు 10 సంవత్సరాలకు ఒకసారి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారం ఉదయం ఆంధ్రా విశ్వవిద్యాలయం వై.వి.యస్ మూర్తి ఆడిటోరియంలో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి నిర్వహించిన ఆధార్ వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని విశాఖ జిల్లాలో 76 ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సిటిజన్ ఆధార్ లో మార్పులు, చేర్పులు చేసుకోవటానికి దూర ప్రయాణాలు చేయకుండా దగ్గరలో ఉన్న సచివాలయానికి వెళ్లి సరి చేసుకోవచ్చని తెలిపారు.

ఈ వర్క్‌షాప్ ద్వారా సిబ్బందికి తలెత్తిన సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. అనంతరం ఆధార్ సేవలకు సంబంధించి గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమా దేవి, జిల్లా కోర్డినేటర్లు నాయుడు, బార్గవ్, సెంట్రల్ మరియు స్టేట్ ఆధార్ టీమ్, సచివాలయాల ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అధికారుల అలసత్వం... పనుల్లో జాప్యం

**కౌన్సిల్ లో కార్పొరేటర్ హేమలత ఆగ్రహం**




మహా విశాఖ, జీవీఎంసీ జోన్ 2 పరిధి 5వ వార్డులో శంకుస్థాపనలు చేసి నెలలు గడుస్తున్న పనులు మాత్రం ప్రారంభించడం లేదని ఇప్పటికైనా వాటిపై దృష్టి పెట్టాలని కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లిహేమలత తమదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. కౌన్సిల్ సమావేశంలో హేమలత మాట్లాడుతూ కొండ వాలు ప్రాంతాలలో నివసిస్తున్న వారికి నీటి కష్టాలు అలాగే వార్డ్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు. వార్డ్ లో మౌలిక వసతులు త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు,స్మశాన వాటికల అభివృద్ధి చేయాలని, సాయిరాం కాలనీ, శారదనగర్, మంచినీటి స్టోరేజ్ ట్యాంకులు నిర్మాణం, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం, వైయస్సార్ కాలనీ, సాయిరాం కాలనీ, స్వతంత్రనగర్, ఎన్టీఆర్ హుదూద్ కాలనీలలో మంచినీరు, భూగర్భ డ్రైనేజీ (యూ.జె.డి) సమస్య ఎక్కువగా ఉందని వెంటనే పరిష్కరించాలని హేమలత కోరారు. ఈ సమస్యలును వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ పి.రాజబాబు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వార్డులో పర్యటించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఈనెల లోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు

**- హైకోర్టు తీర్పును స్వాగతించిన సుబ్బారెడ్డి**



విశాఖపట్నం(విజయభాను న్యూస్): భోగాపురం ఎయిర్ పోర్టుపై దాఖలైన అన్ని పిటిషన్లు హైకోర్టు కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పును టిటిడి చైర్మన్, వైఎస్సార్ సిపి విశాఖ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి. సుబ్బారెడ్డి స్వాగతించారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం విశాఖ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని ఆయన అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం తనను కలిసిన విలేకరులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. ఈనెల నుంచే దీనికి సంబందించిన ప్రక్రియ మొదలవుతుందని ఆకాక్షించారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను గౌరవిస్తూ విశాఖ పరిపాలన రాజధాని చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా ప్రయత్నాలు ఎవరు చేసినా తప్పేనని, దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని టిడిపి నాయకుడు అయ్యన్నపాత్రుడు ఉదంతాన్ని ప్రస్తావించారు. అంతకుముందు ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులతో సుబ్బారెడ్డి సమీక్షించారు.

మొదటి పేజీ తరువాయి

# పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది



లీటరు పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం సగటున 8.41 శాతంగా ఉంది. కోటిలీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా 20 వేల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతున్నట్లు అనేక పరిశీలనల్లో వెల్లడైంది. ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించడంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి.

భూ కేటాయింపుల దగ్గర నుంచి అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని, ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్ గుర్నానీ తెలిపారు. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ యూనిట్ ద్వారా 500 మందికి ఉపాధి లభించడమే కాకుండా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రైతులకు అదనపు ప్రయోజనం లభిస్తుందని చెప్పారు. పాడైపోయిన ఆహారధాన్యాలు, నూకలు, వ్యవసాయ ఉత్పత్తుల అవశేషాలు వినియోగించి ఇథనాల్‌ను తయారు చేయడం ద్వారా రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు.

# పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్యక్రమాలను సర్దుబాటు చేయండి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చాయాలని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-2, 8వ వార్డు పరిధిలోని మదురవాడ, మిధిలాపురి కోలనీ, హరిత ఉడా అపార్ట్మెంట్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావుతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయాలని ప్రధాన వైద్యాదికారిని, అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్త వేరు వేరుగా తీసుకోవాలని, క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికే విధులలో ఉండేలా చూడాలని, కాలువలు, రోడ్లు శుభ్రం చేసి ఆ వ్యర్ధాలను డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. "ఫ్రైడే డ్రైడే" సందర్భంగా పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, పూల కుండీలు, నీటి తొట్టెలలో నీరు 3 రోజుల కంటే ఎక్కువ కాలం నిల్వ లేకుండా చూడాలని, స్థానిక ప్రజలకు సూచించారు. హెల్త్ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఇంటిలోని వార్ వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని, వారికి తగిన సూచనలు ఇవ్వాలని, దోమలు వృద్ధి చెందకుండా కాలువలలో స్ప్రేయింగ్ చేయించాలని ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్ ను ఆదేశించారు. వార్డులో మౌళిక వసతులైన త్రాగు నీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వ్యర్ధాలు పడే ప్రదేశాలను గుర్తించి, వ్యర్ధాలు పడకుండా స్థానిక ప్రజలకు అవగాన కల్పించాలని, డస్ట్ బిన్లు ఉన్న ప్రదేశాల చుట్టూ శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. వార్డులో కాలువలు శిధిలావస్థలో ఉన్నందున వాటిని పూన:నిర్మించాలని, హరిత ఉడా అపార్ట్మెంట్ ప్రాంతంలో మురుగునీరు పోయే కాలువలు సరిగాలేనందున వాటిని నిర్మించాలని, స్పీడ్ బ్రేకర్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్, ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్య రాజు, ఎసిపి శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ పి. రమేష్, ఎపిడి గంగాధర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శి తదితరులు పాలోన్నారు.

# కూల్చివేతల ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుంది

70 అడుగుల రోడ్డు ఉంది. ఆర్టీసీ బస్సులు కూడా రాని గ్రామంలో 120 అడుగుల మేర రోడ్లు వేస్తామని స్థానిక ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉంది. కూల్చివేత నోటీసులపై గ్రామస్థులు ఇప్పటికే కోర్టుకు వెళ్లారు. ఇంతలోనే అధికారులు ఇళ్ల కూల్చివేత పనులు చేపట్టారు. ఉదయం నుంచి పోలీసు బలగాల సాయంతో జేసీబీలతో ఇళ్లను కూల్చివేస్తున్నారు. రోడ్డు పక్కనే ఉన్న మంచినీటి ట్యాంక్ వదిలి.. దాని పక్కన ఇంటిని కూలగొట్టారు. అక్కడ ఆందోళనకు దిగిన జన సైనికులు, వీర మహిళలను కూడా పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గం. ఇప్పటం వాసుల పోరాటానికి జనసేన అండగా నిలబడుతుంది. రెండురోజుల క్రితం నాదెండ్ల మనోహర్ ఇప్పటం వెళ్లినప్పుడు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి తమ కుసంస్కారాన్ని ప్రదర్శించారు. ఈ ప్రభుత్వం కూలిపోయే రోజు ఎంతో దూరం లేదు" అని పవన్ పేర్కొన్నారు.

# చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి..

గుర్తు తెలియని వ్యక్తి రాయి విసిరాడు. ఈ ఘటనలో చంద్రబాబు ప్రధాన భద్రతా అధికారి మధుబాబుకి గాయాలయ్యాయి. మధుబాబు గడ్డం కింద గాయం కావడంతో వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. రాయి విసిరిన ఘటనతో ఎన్ఎస్‌జీ కమాండోలు అప్రమత్తమయ్యారు. 12 మంది బృందంతో భద్రత కట్టుదిట్టం చేశారు. రోడ్‌షో త్వరగా ముగించాలని పోలీసులు ఒత్తిడి చేశారు. చంద్రబాబు వాహనం ముందు, వెనుక పెద్ద ఎత్తున రోప్ పార్టీలు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్తగా చంద్రబాబు వాహనం చుట్టూ అదనపు భద్రతాదళాలు మోహరించాయి.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... కొందరు అసమర్థులు దొంగల మాదిరిగా రాయి విసిరారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పర్యటనలో పోలీసుల భద్రత సరిగా లేకపోవడం పట్ల చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. వైకాపా గూండాలూ.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. వైకాపా రౌడీలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. "పులివెందుల రాజకీయాలు చేయొద్దని జగన్‌ను కోరుతున్నా. జగన్ పరిపాలనలో మీ పిల్లలకు భవిష్యత్తు ఉండదు. యువతకు మంచి భవిష్యత్తు ఇచ్చేది మా పార్టీయే. జగన్ పాలనలో నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా పాలనలో ఇసుక ,మద్యం కుంభకోణాలు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సాగనంపడం ఖాయం. సాగు మోటార్లకు మీటర్లు అంటే రైతుల మెడకు ఉరితాడే. పేదవారికి తిండిపెట్టే అన్న క్యాంటీన్లు ఏం తప్పు చేశాయి?

నందిగామలో ఘనస్వాగతం..

నందిగామలో తెదేపా అధినేతకు ఘనస్వాగతం లభించింది. పర్యటనలో కళాశాలల విద్యార్థుల కేరింతలు హోరెత్తాయి. చంద్రబాబుని చూసేందుకు విద్యార్థులు భారీగా రోడ్డు వైపు నిలబడ్డారు. బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రోడ్‌షోకు అనూహ్య స్పందన దక్కింది. అశేష జనసందోహం మధ్య సాయంత్రం 4గంటల నుంచి రోడ్ షో కొనసాగింది. నందిగామ ప్రజలు చంద్రబాబుపై అడుగడుగునా పూల వర్షం కురిపించారు.

# పట్టభద్రులు ఓటు నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

**- ఓటరు నమోదు కార్యక్రమంలో**

**పాల్గొన్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం**




ఎస్. కోట (విజయభాను న్యూస్): త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం శృంగవరపుకోట నియోజకవర్గం లో శృంగవరపుకోట సర్పంచ్ సంతోషి కుమారి ఆధ్వర్యం లో చురుకుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం పాల్గొని పట్టభద్రులకు అవగాహన కల్పించి ఓటర్ నమోదు ఇచ్చారు. డిగ్రీ ఉత్తీర్ణత పొందిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేయించుకోవాలని, అలాగే ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# సింహాద్రి నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైవి సుబ్బారెడ్డి దంపతులు



సింహాచలం (విజయభాను న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సతీ సమేతంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం చైర్మన్ సుబ్బారెడ్డి దంపతులకు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

అనంతరము రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగ సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ రామరాజు,( హరి) రాష్ట్ర ప్రధాన దేవాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి. కూడా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగులకు వర్తించే విధముగానే రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగులకు కూడా పదవి విరమణ వయసు 62 సంవత్సరాలు వర్తించే విధంగా అనుమతించాలని వైయస్ సుబ్బారెడ్డిని కోరారు.

# జ్ఞానాన్ని నిత్యజీవితంలో అణ్వయించాలి

నిర్వహిస్తోందన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్‌లు ఈ కోవకు చెందుతాయన్నారు. యువతను ఉపాధి కల్పించే స్థాయికి తీర్చిదిద్దడంలో ఏయూ ప్రయత్నాలు సఫలం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏయూ అనుసరిస్తున్న విధానాలు ఇతర విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. నూతన విద్యా విధానం బాగుందన్నారు. భవిష్యత్తులో ఫార్మశీ, హెల్త్‌కేర్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్ సైన్స్, ఫిన్‌టెక్ రంగాలలో కలసి పనిచేసే దిశగా ఆలోచన చేయాలని ఆహ్వానించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ యువత శక్తిని సద్వినియోగం చేస్తూ వారిని తీర్చిదిద్దే కార్యక్రమాలను చేస్తున్న విధానం, ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు వివరించారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని, విద్యార్థుల ఫీజులు సైతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి ఉన్నత విద్యను ప్రోత్సహిస్తోందన్నారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలిగా డీన్ డాక్టర్ రోబర్ట్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్ హెన్రీ, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు,ఆచార్య జ్ఞానమణి, డీన్‌లు కె.బసవయ్య,ఇ.ఎన్ ధనుంజయ రావు, టి.షారోన్ రాజు, డాక్టర్ హెచ్.పురుషోత్తం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



గాజువాక (విజయభాను న్యూస్ ): మొక్కలు నాటుదాం పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుదామని ఆగ్రో ఫారెస్ట్ అధికారులు లకుపతి లాల్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాలమేరకు జీవీఎంసీ 76 వ వార్డు పరిధి నడుపూరు సంకటమోచన గణపతి ఆలయ ప్రాంగణంలో పర్యావరణానికి ఉయోగపడే మొక్కలు (కొబ్బరి, జామ, మామిడి, సపోటా )ను గ్రామస్థలకు పంపిణి చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా ఆగ్రో ఫారెస్ట్ అధికారులు లకుపతి లాల్ తోపాటు ఇంటక్ యూనియన్ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, 76 వ వైసీపీ ప్రధాన నాయకులు మంత్రి శంకరనారాయణలు పాల్గొని వారి చేతులమీదుగా మొక్కలు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా లాల్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యన్ని నియంత్రించడానికి ప్రతిఒక్కరూ మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఆదేశాలమేరకు సుమారు 75 వేల మొక్కలు నాటడం జరుగుతుందని అందులో భాగంగా ఇప్పటికే 50 వేలకు పైగా మొక్కలు నాటడం జరిగిందని చెప్పేరు. మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ మనం ఏఒక్క (మంచైనా, చెడైనా) కార్యక్రమమైన మనకి ఉపయోగపడే మొక్క (కొబ్బరి, జామ, మామిడి, సపోటా )లను అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. వీటివల్ల పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా మన ఆరోగ్యానికి ఉపయోగపడతాయని వాటిని సంరక్షించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. పర్యావారణాన్ని పరిరక్షించేందుకు అలాగే ప్రజారోగ్యాన్ని ఉపయోగపడే కొబ్బరి, జామ, సపోటా, మామిడి మొక్కలు ఇచ్చిన ఫారెస్ట్ అధికారులకు ప్రజలందరి తరుపున మంత్రి శంకరనారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ డైరెక్టర్ జగదీష్, ఆంజనేయులు, మంత్రి నరసింహామూర్తి, పీవి నగేష్, మునగపాక బాబురావు, కే సుధాకర్, కే కనకారావు, ఎం కే ఎన్ మూర్తి, డి భాస్కర్, ఎండి కృష్ణ, పి సతీష్, కే వేణు, ఎస్ అప్పలరాజు, వరలక్ష్మి ఆర్ పి, పాత్రుడు, హరి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషకాహారంతో బాలింతలు, గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ

## - ఐసిడిఎస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి





అల్లూరిజిల్లా. విజయభాను న్యూస్, పాడేరు : వైఎస్సార్ సంపూర్ణ పోషకాహారంతో బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సుర్యలక్ష్మి సిడిపిఒను, సూపర్వైజర్లను ఆదేశించారు. శుక్రవారం చింతపల్లి మండలం కుమారవచుల, కొత్తూరు బయలు, కురమానపాకలు, అన్నవరం తదితర అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన పిడి మాట్లాడుతూ, రక్త హీనతతో భాద పడుచున్న గర్భిణీల పై, తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనపర చాలని ఆదేశించారు. అదేవిధంగా నాణ్యమైన సరుకులు సరఫరా చేయకపోతే వెంటనే తెలియచెయ్యాలని ఆదేశించారు. నాడు-నేడు క్రింద చేపట్టిన పనుల ప్రగతిని పరిశీలించి త్వరితగతిన భావన నిర్మాణాలు పూర్తి చేయించాలని, నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా అంగన్వాడి కేంద్రాలలో హాజరు పట్టి, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి బౌతికంగా రికార్డు పరంగా సరిపోల్చారు. అదేవిధంగా ఆయా ప్రాంతాలలో గర్భిణీలు, బాలింతలతో చర్చించి తగు ఆరోగ్య సూచనలు, జాగ్రత్తలు తెలియజేసారు.

ఆయా కేంద్రాలలో అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. ప్రతి నెలా25గుడ్లు, ఐదు లీటర్ల పాలు, మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఆయిల్ ఇస్తున్నదీ లేనిదీ ఆరా తీసారు. క్రమం తప్పకుండా ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. అన్గావాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రీ-స్కూల్ యాక్టివిటీస్ పరిశీలించారు.ఈ సందర్శనలో చింతపల్లి సిడిపిఓ రమ్య, సూపర్వైజర్ చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు



గజపతినగరంలో గౌరమ్మ సారె ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

చోడవరం (విజయభాను న్యూస్) : గజపతి నగరం గ్రామంలో గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా వివిధ పిండివంటలు, స్వీట్స్, వివిధ రకాల పండ్లను పట్టుకొని రామాలయం నుండి బయలుదేరి గ్రామంలోని పుర వీధు లలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం గణపతి సమేత గౌరీ పరమేశ్వర స్వామివారికి సమర్పించి, పూజలు జరిపి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ ,వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, కనిశెట్టి ఈశ్వరరావు, పోలమరశెట్టి సురేష్, ఆడారి సోమేశ్వరరావు, కనీ శెట్టి సుబ్బారావు, పీలా రామ అప్పలనాయుడు, తాత అప్పారావు, ఆడారి కోటి, అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి మాలధారులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నకు బెయిల్ మంజూరు కావడంతో ఆలయంలో పూజలు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడికి, ఆయన కుమారుడు రాజేష్‌కు బెయిల్ మంజూరు కావడం పట్ల శుక్రవారం మాకవరపాలెం మండలం టీడీపీ నాయకులు తామరం గ్రామంలో గల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు ఆర్.యర్రాపాత్రుడు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. కోర్టులు చీవాట్లు పెట్టినా వైసిపి ప్రభుత్వానికి సిగ్గు రావడం లేదన్నారు. అక్రమ అరెస్టులు, కేసులు కోర్టుల ముందు నిలవని మరోసారి రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రుత్తల శేషుకుమార్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, కేతిరెడ్డి చిరంజీవి, కోసూరు శ్రీను, ఒబ్బులరెడ్డి వెంకటరమణ, జోగిపాత్రుడు, పాశపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు



పరవాడ (విజయభాను న్యూస్) : విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లో భాగంగా ఉక్కు నగరం పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కలాశాల లో చదువుతున్న 11వ మరియు 12వ తరగతులకు చెందిన 55 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. తొలుత పోటీలను పవర్ గ్రిడ్ విద్యుత్ సంస్థ చీఫ్ మేనేజర్ జి ఈశ్వర రావు ప్రారంభించారు. పోటీలో పి. హర్షిత( ప్రథమ), ఎన్. ప్రవీణ (ద్వితీయ), డి. నవీన్ (తృతీయ), ఎ. దివ్య(నాలుగవ) స్థానాల్లో విజేతలు గా నిలిచారు. వీరితో పాటుగా జి.ప్రియ, పి.భూమిక, ఎస్. స్వేత ప్రోత్సాహక బహుమతులు గెలు పొందారు. ఈ వారోత్సవాలు సందర్భంగా కళాశాల లోని విద్యార్థులందరికీ మిఠాయిలు అందజేశారు. సీనియర్ లెక్చరర్ శ్రీమతి లలితా కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పవర్ గ్రిడ్ విద్యుత్ సంస్థ ఉద్యోగులు గౌరీశంకరావు , దేవి వర ప్రసాద , పైల అప్పారావు, ఉమా శంకర్, మహేష్, అప్రెంటిస్ లు ప్రియాంక, అపూర్వ మరియు కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత సాంకేతిక సమైక్య పై అంతర్జాతీయ సదస్సు



భీమునిపట్నం ( విజయభాను న్యూస్) : జీ వి ఎం సీ. రెండవ వార్డ్ సంగివలస అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్ సిస్టమ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పురోగతి అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల అంతర్జాతీయ సాంకేతిక సదస్సును ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారి ఎం. సత్య ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రధానాచార్యులు కె. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ టెక్నిక్ ఆధునిక యుగంలో ఏవిధంగా అభివృద్ధి చెందిందో బిఎస్ఎన్ఎల్ సంస్థ మారుమూల ప్రాంతాలకు కూడా తమ డివిజనల్ సేవలు ఏవిధంగా తీసుకొచ్చారో వివరించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్స్ పురోగతిని కూడా వివరించారు. బిఎస్ఎన్ఎల్ లో వాడే ఆధునిక టెక్నాలజీని విద్యార్థులుకు అందు బాటులో ఉంచి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.కళాశాల ప్రధానాచార్యులు కె.రామకృష్ణ మాట్లాడుతూ సరికొత్త సాంకేతిక అంశం 4నానో మీటర్స్ టెక్నాలజీ గురించి వివరించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు రాబోయే 10 సంవత్సరాలు భవిష్యత్తు అవసరాలను గుర్తు పెట్టుకుని కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్,టెక్నాలజీ రంగంలో పరిశోధన సాగించాలనీ తెలిపారు.కళాశాల అకాడమిక్ హెడ్ ఈసిఈ విభాగపు ఆచార్యులు డా. వి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రెండు రోజుల కార్యక్రమం ప్రణాళిక ను వివరించారు.

ఈ కార్యక్రమం నకు ఆర్థిక సహాయం అందించిన ఎఐసిటిఈ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈసిఈ విభాగపు అధిపతి బండి జగదీష్ మాట్లాడుతూ..

ఈ సదస్సును అధ్యాపకులు అందరూ ఉపయోగించుకుని వారి మేదస్సును సాంకేతికంగా ,విభాగంలో జరుగుతున్న అభివృద్ధిని అవగాహన కల్పించుకోవా లని అన్నారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 135 మంది అధ్యాపకులు ఆఫ్లైన్, ఆన్లైన్ లో పాల్గొన్నా రని చెప్పారు.

# క్యాన్సర్‌తో బాధ పడుతున్న వ్యక్తిని పరామర్శించిన జనసేన బృందం



అల్లూరిసీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : క్యాన్సర్‌తో బాధ పడుతున్న వ్యక్తిని పరామర్శించిన జనసేన బృందం. అనంతరం జనసేన మాటలు జనంలో జనసేన మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా. మాదల శ్రీరాములు అరుకు నియోజకవర్గం కేంద్రంలో చిన్నలబుడు పంచాయతీ పరిధిలో గల పకనకుడి గ్రామంలో గురువారం సాయంత్రం 7 గంటల సమయంలో జనసేన పార్టీ బృందం ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి ముందుగా నా క్యాన్సర్ తో బాధపడుతున్న బాధితుడు స్వాబి సోమ ను పరామర్శించారు ఈ సందర్భంగా బాధితుడిని పూర్తి వివరాలు అడగగా తనకు క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు జనసేన దృష్టికి పెట్టారు. ఆర్థిక స్తోమత లేకపోవడం వలన ప్రభుత్వం స్పందించక పోవడం వలన ఏమి చేయలేని ఈ పరిస్థితుల్లో ఇంటికి పరిమితం అవ్వవలసింది వచ్చిందని బాధితుడు తెలిపారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా. మాదల శ్రీరాములు అల్లంగి రామకృష్ణ. ఎల్బి రవీంద్ర తదితరులు బాధితుడికి భరోసనిస్తూ వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ లో వైద్యం కోసం బాధ్యత తీసుకొని మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా మా వంతు కృషి చేస్తామని తెలిపారు.


అనంతరం గ్రామస్తులతో సమావేశమై జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు క్లుప్తంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సహిత సమాజం కోసం మనం పోరాడాలి




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : నేటి సమాజానికి మాదక ద్రవ్యాలు ఒక శాపం గా మారాయని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ పి.బుల్లి మురళి అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి పి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భీమిలీ బార్ అసోసియేషన్ సౌజన్యం తో న్యాయ సాధికారత కల్పనలోనూ, పౌరులకు న్యాయ సహాయం అందించడంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి కృషి ని చాటి చెప్పుతూ ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ సహిత సమాజం కోసం మనం పోరాడి క్రమశిక్షణతో మంచి పౌరులుగా నిలవాలని కోరారు.భీమునిపట్నం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పి.నరసింగ రావు మాట్లాడుతూ లోక్ అధాలత్ లలో కక్షిదారులు తమ కేసులను త్వరిత గతిన పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సమస్యలను పరిష్కరించబడం కోసం నిరంతర సహాయం అందించగలమని తెలిపారు. ఈ సందర్భంగా భీమిలి సన్ స్కూల్ ఎన్ సి సి క్యాడట్లు కవాతు చేయడం ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు పి .సుందర్ సింగ్ , కార్యదర్శి పప్పు భరద్వాజ్, ఏ జీ పి చిన్నయ్య పాత్రుడు, సీనియర్ నాయవాదులు పార్వతీశం, మురళీ కృష్ణ, ఈశ్వరరావు, భీమిలి జోనల్ కమిషనర్. ఎస్ వెంకట రమణ , సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , యువ న్యాయ వాదులు సురేష్ రెడ్డి, కనకమహాలక్ష్మి, అప్పలరాజు , శరత్ , సతీష్ , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 5న చింతపల్లిలో వికలాంగులకు సదరన్ క్యాంప్
### కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్



కొయ్యూరు (విజయభాను న్యూస్) : చింతపల్లిలో ఈ నెల 5న వికలాంగులకు సదరన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5న చింతపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో నిర్వహించు ఈ క్యాంప్ కు మండలం నుండి వికలాంగులు వచ్చి పరీక్షలు జరిపించుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, తమ రిపోర్టులు వెంట పెట్టుకుని క్యాంప్‌కు రావాలని కోరారు.

# విజయభాను సంపాదకీయం

## విద్యుత్ విషాదం

విద్యుత్తు తీగలు ప్రజల ప్రాణాలు తీయడం అత్యంత విషాదకరం. ఇటువంటి దుర్ఘటనల్లో అత్యధికంగా పొలం పనులకు వెళ్లే రైతులు, వ్యవసాయ కార్మికులు బలి కావడం మరింత బాధాకరం. బుధవారం ఒక్కరోజే అనంతపురం జిల్లాలో నలుగురు, ఏలూరు జిల్లాలో ఒకరు విద్యుద్ఘాతంతో మృత్యువాత పడ్డారు. తరచూ ఇటువంటి దుస్సంఘటనలు జరుగుతున్నా విద్యుత్తు శాఖ తగు నివారణ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నా సర్కారు తీరులో మార్పు కనిపించడం లేదు. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన ఎనిమిది మంది వ్యవసాయ కార్మికులు ఆముదం కాయలు కోయడానికి పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా 33 కెవి ఎల్‌టి విద్యుత్తు వైరు తెగి ట్రాక్టర్‌పై పడింది. దీంతో, ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం గుడ్డంపల్లి గ్రామంలో ఈ ఏడాది జులై 30న కూలీలతో వెళ్తున్న ఆటోపై 11 కెవి విద్యుత్తు వైర్లు తెగిపడిన ప్రమాదంలో ఆరుగురు మహిళా కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. దాన్ని మరవక ముందే అనంతపురం జిల్లాలో ఇలాంటిది మరో ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. బుధవారంనాడే ఏలూరు జిల్లా పెదవేగి మండలం బాదరాలలోని పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా విద్యుత్తు వైర్లు తగిలి విద్యుద్ఘాతానికి గురై మరణించాడు. పామాయిల్ గెలలు నరుకుతున్న సమయంలో విద్యుద్ఘాతానికి గురై గత ఏడాది కాలంలో ఆ జిల్లాలో 12 మంది కార్మికులు మృతి చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి ప్రమాదాల్లో ఏటా మరణిస్తున్నవారి సంఖ్య వందల్లో ఉంటోంది.

జనం పిట్టల్లా రాలిపోతుంటే సర్కారు వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకొంటోంది తప్ప ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడం లేదు. ఇలాంటి తీవ్ర దుర్ఘటనలు జరిగితే విచారణకు ఆదేశిస్తోందితప్ప ఆచరణలో తీసుకున్న ప్రమాద నివారణా చర్యలు పూజ్యమే! విద్యుత్ స్తంభాలు, తీగలు సరైన నిర్వహణ లేక ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కాలం చెల్లిన విద్యుత్ తీగలే కొన్ని ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అంతేగాక ప్రమాదాలు జరిగే సమయంలో దాని తీవ్రతను తగ్గించే వివిధ భద్రతా వ్యవస్థలు కూడా ఎందుకు సరిగా పని చేయడంలేదో విద్యుత్ శాఖ సరిగా సమీక్షించిన దాఖలాల్లేవు. అలా చేసివుంటే ఇలా ప్రమాదాలు పునరావృతం కావు కదా! ఉదాహరణకు బుధవారంనాటి ప్రమాద సమయంలో 11 కెవి, 33 కెవి సబ్‌స్టేషన్లకు సంబంధించిన బ్రేకర్లు పని చెయ్యలేదు. అవి పని చేసివుంటే వైరు తెగిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. రెండు దశల్లోని భద్రతా వ్యవస్థలు పని చేయకపోవడం దేనికి సూచిక ఇటువంటి వైఫల్యాలు ఇంకెన్ని జరిగాయో! కాబట్టి ఈ ప్రమాదాల్లో అత్యధికం సర్కారు, విద్యుత్ శాఖ నిర్లక్ష్యం మూలంగానే జరుగుతున్నాయన్నమాట.

ప్రపంచ బ్యాంకు మొదలు దేశంలో దొరికిన చోటల్లా అప్పు చేసి సంస్కరణల పేరిట రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ సాగిస్తున్న నిర్వాకమేమిటి? మాడు పగులగొట్టేలా స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల పేరుతో భారాలు మోపడానికి కొత్తదారులు వెతుక్కుంటున్నారే తప్ప విద్యుత్ లైన్ల నిర్వహణకు, ప్రమాదాలను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని తేటతెల్లమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కాలం చెల్లిన స్తంభాలు, వైర్లు, ఇతర భద్రతా సంబంధిత సామగ్రిని యుద్ధప్రాతిపదికన రీప్లేస్ చేయాలి. నిధుల కేటాయింపులో వాటికి ప్రాధాన్యత నివ్వాలి. ప్రజల ప్రాణాలకన్నా విలువైనదేదీ లేదు. వాటిని కాపాడడానికి ఎంత ఖర్చయినా చేయాలి. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 'ప్రపంచ స్థాయి' అని మాటలు చెప్పడం కాకుండా అలాంటి భద్రతా వ్యవస్థల ఏర్పాటుకు గట్టి చర్యలు చేపట్టాలి.

## చౌదరి కళ్యాణ్ ఆశయాలను కొనసాగిస్తాం

### - పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సంస్మరణ సభ



మాధవధార (విజయభాను న్యూస్) : ఇటీవల మృతి చెందిన సంఘసేవకుడు, బిజెపి నాయకుడు చౌదరి కల్యాణ్ కుమార్ ఆశయాలను కొనసాగించే దిశగా ప్రయత్నం చేస్తానని మాధవధార మురళి నగర్ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సనపల బంగారురాజు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు ఆద్వరంలో శుక్రవారం ఆర్ ఆర్ లిమిటెడ్ కార్యాలయం వద్ద సంస్మరణ సభ నిర్వించారు. కార్య క్రమం లో పూర్వవిద్యార్థులు కమిటీ చైర్మన్ సనపల బంగారు రాజు, పెన్షన్ సంఘం అధ్యక్షుడు చౌదరి అప్పారావు, సనపల శ్రీనివాస్, వరప్రసాద్, కె వీ రమణ,సనపల ప్రసన్నకుమార్, సనపల హరిబాబు, యం.రాము,పప్పల గోపాల్,సనపల మాధవ,పప్పల గౌరీ ,బీ చంటి, పలువురు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### - విశేష పూజలు నిర్వహించిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి



ఆరిలోవ (విజయభాను న్యూస్): కార్తిక ఏకాదశి శుభ సందర్భంగా ఎండాడ లోగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీనివాసాచారి పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయ కత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.

ఆ వెంకటేశ్వరని కృపా కటాక్షాలతో సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న పరిపాలన వికేంద్రీకరణ తో రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# కవి సమయం

## డబ్బుకు లోకం దాసోహం

డబ్బు జబ్బు భలే ప్రమాదం
లోకమంతా డబ్బు చుట్టునే పరిభ్రమణం
డబ్బు తోనే జీవితమన్న భావన
డబ్బుంటేనే విజయమన్న ఆలోచనా ధోరణి
మానవులను మార్చేస్తోంది డబ్బు యంత్రాలుగా
అనుక్షణం డబ్బే లోకంగా బ్రతుకుతుంటే
మానవతా విలువలు, మమతానుబంధాలు
ఆప్యాయతలు, కుటుంబ విలువలు
అన్నీ అవుతున్నాయి సమాధి
డబ్బుకు లోకం దాసోహం
కాగితాల వెనుక మానవుల
స్వస్వరూపం మటుమాయం
నైతిక విలువలకు తిలోదకాలిచ్చి
అక్రమ మార్గాల వెంట సంపాదన బహు ప్రమాదం
ప్రతీ పైసా వెయ్యింతల కష్టాన్ని
వసూలు చేసి మరీ వెళుతుంది
సక్రమ మార్గమందు న్యాయార్జితం
లక్ష రెట్లు సుఖాన్ని తృప్తిని ఇస్తుంది
క్షణిక లోభాలకు తలొగ్గి
పేరాసతో డబ్బుకు కక్కుర్తి పడితే
అధఃమ పాతాళానికి పతనం

... కవిత రచన
సి.ప్రతాప్

# పంచాంగం


మాసం : కార్తీక ; తిథి :ద్వాదశి సా.5.31; ఉత్తరాభాద్ర రా.1.06; ఉ.వ.11.07ల 12.40.

శనివారం 05-11 -2022

a **మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విష యంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. b **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. C **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. d **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. e **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. f **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. g **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. i **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. j **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. k **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. L **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.

# పవిత్ర లింగాలు... పంచారామాలు..!


# సంకీర్తన



శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే పవిత్ర క్షేత్రాలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన పంచారామాలు...

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హ ృదయం విష్ణుర్విర్ణోశ్చ హృదయం శివః'... అంటే, శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువ్కెనది విష్ణువే. విష్ణువు హ ృదయమే శివుడి ఆవాసం... అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకంపైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్నే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడ్కెన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడు దేవసేనకు సారథ్యం వహించి తారకుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమారస్వామికి శివుడు ప్రత్యక్షమై, 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి క ృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణుమూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు.

క్షీరారామం! క్షీర రామలింగేశ్వర స్వామిగా పూజలందుకుంటోన్న ఈ క్షేత్రం పశ్చిమగోదావరిజిల్లాలోని పాలకొల్లులో ఉంది. పంచారామాల్లోని మిగిలిన నాలుగు క్షేత్రాల్లో లింగశకలాలను దేవతలు ఒకేసారి ప్రతిష్ఠించగా, క్షీరారామంలో మాత్రం త్రేతాయుగంలో రాముడు ప్రతిష్ఠించాడట. ఇక్కడి శివలింగం రెండున్నర అడుగుల ఎత్తులో తెల్లగా ఉంటుంది. అందుకే దీనికా పేరు. ఉత్తరాయణ, దక్షిణాయన ప్రారంభంలో ఉదయంవేళలో సూర్యకిరణాలు గోపురం రెండో అంతస్తు నుంచి లింగంమీద పడతాయి. గర్భగుడిలోని మూలవిరాట్టును నలువ్కెపులా ఉన్న కిటికీలనుంచి చూడవచ్చు. తొమ్మిదో శతాబ్దంనాటి చాళుక్యులే ఈ ఆలయాన్నీ కట్టించినట్లు చెబుతారు. 120 అడుగుల ఎత్తులో తొమ్మిది అంతస్తుల్లో నిర్మించిన గోపురం ఈ ఆలయ ప్రత్యేకత. ఆలయ క్షేత్రపాలకుడు జనార్థనుడు. ఇక్కడ ఒక్కరోజు ఉంటే ఏడాదిపాటు కాశీలో ఉన్న పుణ్యం దక్కుతుందట. సూర్యభగవానుడు, సప్తమాతృక, పార్వతీదేవి, బ్రహ్మ, సరస్వతి, కనకదుర్గ, కాలభ్కెరవ, నటరాజు, దత్తాత్రేయ... ఇలా పలు దేవతలూ కొలువయ్యారిక్కడ. ఏలూరుకి సుమారు 110 కి.మీ.దూరంలో ఉందీ ఆలయం.



క్షీరారామం

## సబ్బవరం ప్రభుత్వ పాఠశాలలో 15 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రం లోని సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధవర్యంలో నిర్వహించిన మండల, జిల్లాస్థాయి అటల పోటీలలో గెలుపొంది, జిల్లాస్థాయి కి ఎంపికైన 15 మంది విద్యార్థులను శుక్రవారం పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్.చిన్నమ్మాయి, పి.డి. రెహమాన్, మండల విద్యాశాఖాధికారి యస్.అప్పలరాజు విద్యార్థులు అభినందించారు.

## టీడీపీ సీనియర్ నాయకులు సమర్ధి దొన్నును పరామర్శించి..
### అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



**మోటార్ సైకిల్ ప్రమాదంనకు గురై కేజీహెచ్ లో చికిత్సపొందుతున్న దొన్నును పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్**

అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం టోకురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఆర్గనైజర్ సెక్రటరీ సమర్ధి దొన్ను ఇటీవల బైక్ బోల్తాపడిన ప్రమాదం గాయపడి విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్ చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి చేరుకుని సమర్ధి దొన్ను ని పరామర్శించి చికిత్స అందుతున్న తీరును అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ ప్రమాదంలో జరిగిన రోజు నుండి కేజీహెచ్ వైద్యులకు ఫోన్ లు చేసి జాగ్రతగా చూడాలని ఏ విధమైన ఇబ్బంది లేకుండా సమర్ధి దొన్ను గారిని చూడాలని చెప్పడం జరిగిందని అదే విధంగా డాక్టర్ లకు తదుపరి చికిత్స కోసం అడిగి త్వరగా కోలుకునేలా చికిత్స అందించాలని సూచనలు చేస్తూ ప్రతి రోజూ వైద్యులకు ఫోన్ చేస్తూ విషయం తెలుసుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని దొన్ను భార్య,కుమారుడితో మాట్లాడి ఏ విధమైన సహాయం కావాలన్న తనకి తెలియజేయాలని దైర్యంగా ఉండాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు.

మాజీ మంత్రి వెంట రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు,అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అద్యక్షుడు తామర్ల సత్యన్నా రాయణ, టీడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, టీడిపి నాయకులు త్రినాథ్, మురళి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మకోట గురుకుల పాఠశాలలో మెగా వైద్య శిబిరం



అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలంలోని గుమ్మకోట గురుకుల పాఠశాలలో మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది, గుమ్మకోట గురుకుల పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డాక్టర్, .అరుణ కుమారి, డాక్టర్, సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

దీనిలో భాగంగా విద్యార్థు లకు ఉపాధ్యా యులకు వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం జరిగింది. వైద్య సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులందరూ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల ఎంఎస్ఎస్.బుచ్చిబాబు , వైస్ ప్రిన్సిపల్లక్ష్మీపతి, హెల్త్ సూపర్వైజర్ చంద్రమ్మ, విసత్యవతి లు, .రమ్యకృష్ణ, జానకి, ఆశా కార్యకర్తలు రామ లక్ష్మి. మంగ, .సరోజిని ఉపాధ్యాయులు గణేష్ శ్రీనివాసరావు, రవి శంకర్, సుందర్ రావ్, తిలక్, శ్రీను, చిన్ని, భులక్ష్మీ, మోహన్, వెంకట్రావు, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ మిగతా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషెంట్ కు 10 వేలు అందజేత



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 2వ వార్డ్ సంతపేట, కుమ్మరి వీధిలోఉన్న డయాలసిస్ పేషెంట్ కు 10,000 రూపాయలు 2వ వార్డ్ ఇంచార్జి శిల్లా కరుణాకరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం లో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వార్డ్ పర్యాటన లో భాగంగా రెండు కిడ్నీలు పాడయిన డయాలసిస్ పేసెంట్ ని కలిసారనీ, వెంటనే ఆయన అధికారులని పిలిచి ఈ పేసెంట్ కు ప్రభుత్వం తరుపు నుంచి ఎటువంటి బెనిఫిట్స్ ఉన్న తక్షణమే అందిం చాలని, అవసర మైతే ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని చెప్పారనీ అన్నారు. అవంతి కృషి ఫలితంగా ఈ రోజు అందించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, సత్యనారాయణ టెంపుల్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సరగడ నాగిరెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కె. వెంకట్రావు, బీసీసెల్ సెక్రటరీ తెడ్లాపు అప్పలరాజు, జగన్నాధ ఎల్లాజీ, నాగిరెడ్డి, గ్రామ పెద్దలు చేట్ల ఎర్రయరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

భీమునిపట్నం ( విజయభాను న్యూస్ ) : మాదక ద్రవాలు సేవించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దనీ భీమిలీ ఎస్ ఈ బి స్టేషన్ ఇన్స్పెక్టర్ వి.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై, వాటిని కలిగి ఉంటే పడే శిక్షలపై మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై, కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సెవించడం వలన యువత జీవితాలు నాశనమవుతున్నాయనీ అన్నారు. వాటి జోలికి పోవద్దనీ సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు సంబంధించిన, ఇసుక అక్రమ రవాణా మరియు నాటుసారాయి కి సంబందించిన ఎలాంటి సమాచారమైనా టోల్ ఫ్రీ నెంబర్ 14500 కి తెలియచేయవచ్చుని, ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలిపా.రు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు,ఎస్ఇబి స్టేషన్ ఎస్.ఇ.డి. పద్మావతి,ఇ సి లు కె.వి రావు,ఎన్.మధు,వహీదా,దేవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర పీఎంవోను కలిసిన ఎమ్మెల్యే అశోక్



యానాం ( విజయభాను న్యూస్) : న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పీఎంవో ను జితేందర్ సింగ్ కలిసిన పుదుచ్చేరి స్పీకర్ ఎంబ్లం సెల్వం మరియు ఎమ్మెల్యే గొల్లపల్లి. ఈ నేపథ్యంలో యానాం కు సంబంధించి సి ఆర్ జెడ్ పరిధిలో 6 కోట్ల రూపాయల మేర అనేక ప్రాజెక్టులో అవినీతి జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు సిబిఐ ఎంక్వయిరీ చేయాలని ఎమ్మెల్యే ఢిల్లీ పెద్దలను కోరారు. ఇందులో భాగంగానే నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగం పొందిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి పీఎంవో జితేందర్ సింగ్ కు వినతి పత్రం అందించారు. ఫేక్ సర్టిఫికెట్లు తో ఉద్యోగాలు పొందిన వారు భారీగా ఒక సేవ సంస్థకు విరాళం అందించినట్లు, దీనిపై సమగ్ర విచారణ జరిపి నిజ నిజాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అప్పుడే అసలు దొంగలు ఎవరో బయటపడతారని, ఎమ్మెల్యే గొల్లపల్లి స్పష్టం చేశారు.

## ఘనంగా పాండురంగ స్వామి దేవాలయ వార్షికోత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆర్కే బీచ్‌రోడ్డు పాండురంగాపురంలో వేంచేసి ఉన్న శ్రీ పాండురంగ స్వామి దేవాలయాన్ని కార్తీక శుద్ధ ఏకాదశి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆనందాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీనివాస ఆనంద సరస్వతి దర్శించారు ఆలయ అర్చకులు వి శ్రీరామ మూర్తి సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆనంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీనివాస ఆనంద సరస్వతి మాట్లాడుతూ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కమిటీ సభ్యులను నిర్వహిస్తున్న వైదిక సేవలను ప్రశంసించారు తదుపరి కార్తీక వైభవంపై అనుగ్రహ భాషణం చేశారు కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ ఈవో ఏ దేముళ్ళు ఆలయ చైర్మన్ మట్టపల్లి హనుమంతరావు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ 19 బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయిన శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల విద్యార్థులు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లాలో జరుగు అండర్ 19 బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో తమ ప్రతిభను కన బరిచారు. గురువారం మండపేటలో జరిగిన పోటీలలో కళాశాల సెకండ్ సీఈసీ విద్యార్థులు బి. మురళీకృష్ణ మరియు ఏ.దుర్గా ప్రసాద్ పురుషుల విభాగంలో స్టేట్ మీట్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఘంటసాల.వెంకట్ విద్యార్థులను అభినందిస్తూ స్టేట్ లెవెల్ లో జరిగే పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరచాలని తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుంకర. వరప్రసాద్ క్రీడల పర్యవేక్షణ లెక్చరర్ బి.వి.వి. సత్యనారాయణ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అధ్యాపక బృందంద్యార్థులను అభినందించారు.

## పశువులు వింత వ్యాధులతో మరణం
### తక్షణమె పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

అనంతగిరి (విజయభాను న్యూస్) : అల్లూరి జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయితి వాజంగి గ్రామంలో తక్షణమేవైద్య సేవలు అందించాలని వాజంగి గ్రామంలో ఊలం రాయన్న ఆవేదన వ్యక్తం చేసారు ఇదే కాకుండా రాసకిల్లాం .రెడ్డి పాలెం,గుమ్మంతి. గ్రామాలలో పశువులకు ఇటువంటి వ్యాదులతో ఆవుల మేకలు చనిపోవడంతో.రైతులకు ఎంతో నష్టపోతున్నా రు. వేలాది రూపాయలు నష్టాలకు గురికావాల్సి వస్తుంది. ఇప్పటికైనా వైద్యాధికారులు ఆ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి పశువులకు మేకలకు కోళ్లకు. వ్యాధులు బారి నుండి కాపాడాలనిరైతులు కోరుతున్నారు,

## 18 రెవెన్యూ గ్రామాలలో ప్రక్షాళన సర్వే - తహశీల్దార్ ఎం.లక్ష్మి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని 18 రెవెన్యూ గ్రామాలలో జగనన్న శాశ్వత భూ హక్కు సర్వే ప్రారంభం కానుందని, తహశీల్దార్ ఎం.లక్ష్మి, శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రెవెన్యూ గ్రామాలు నాగయ్యపేట, మామిడిపల్లి, కాశీపురం, సీతంపేట, రైవాడ, తిమిరాం, చినగంగవరం, కొత్తపెంట, గరిశింగి, ములకలపల్లి, పెదనందిపల్లి, చిననందిపల్లి, బోయిలకింతాడ, ఎం. అలమండ, కొత్తపల్లి, కలిగొట్ల, తారువ, వేచలం, గ్రామాలలో ఈ ప్రక్షాళన సర్వే త్వరలోనే ప్రారంభం కానుందని, ఇందుకోసం భూ యాజమానులు తమ దగ్గర ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలు లేదా భూమి కొనుగోలు చేసిన పత్రాలు ఆయా గ్రామాల వీఆర్వోలకు జెరాక్స్ కాపీలు అందజేసి ఈ సర్వేకు భూ యాజమాన్యాలు సహకరించాలని ఆమె కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు వేగవంతం చేయాలి



కొయ్యూరు (విజయభాను న్యూస్): ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు మండలం పర్యటనలో భాగంగా కార్యకర్తలకు సూచించారు. మండలంలో ఉచిత రేషన్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రధానమంత్రి జల జీవనమిషన్ పథకం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చందరరావు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు 24 మంది విద్యార్థులు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మండలంలో తామరం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 24 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం రామయ్య తెలిపారు. నియోజకవర్గ స్థాయి వాలీబాల్, ఖోఖో, షటిల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటారన్నారు. అనంతరం పోటీలకు ఎంపికైన విద్యార్థులను వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యా యులు అభినందించారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్యాస్ పొయ్యిలు అందజేత



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలీ మండలం దాకమరి గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్యాస్ పొయ్యిలు బండలను సుమారు 120 మంది లబ్ధిదారులకు భీమిలి మండల ఎంపీపీ వాసురాజు అందజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చెల్లూరు పైడప్పడు , ఎంపిటిసి చెల్లూరు నగేష్ బాబు మరియు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

భీమునిపట్నం (విజయభాను న్యూస్): స్థానిక మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం శనివారం ఉదయం 11గంటలకు భీమిలి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎం. వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు హాజరు కా వాలని ఆయన కోరారు.

### తగరపువలస కు చెందిన ఎలక్ట్రికల్ వ్యాపారి మిస్సింగ్

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తగరపువలస లో నివాసం ఉంటున్న ఎలక్ట్రికల్ వ్యాపారి కనబడలేదనీ ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం రాజస్థాన్ ప్రాంతానికి చెందిన మనారం చౌదరి (32) తగరపువలస జోగావారివీధిలో నివాసం ఉంటూ, తాతా ధియేటర్ వద్ద తన అన్నయ్య బుగతారాం చౌదరి,తను తాతా ధియేటర్ వద్ద ఎలక్ట్రికల్ షాపు పెట్టారు. అయితే మనారం చౌదరి ఎలక్ట్రికల్ సామానులు ఆనందపురం లో ఇవ్వాలని ఈనెల 2న మధ్యాహ్నం ఇంటి నుంచి బయలుదేరి వెళ్ళి తిరిగి రాలేదని చెప్పారు. రాజస్థాన్ వెళ్ళారేమోననీ అడిగిన ఎవరూ రాలేదనీ సమాధానం చెప్పడంతో గురువారం ఫిర్యాదు చేసారనీ తెలిపారు. బుగతారాం చౌదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాలికలు క్రీడల్లో రాణించాలి




ములగాడ (విజయభాను న్యూస్ ): బాలికలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని జి.వి.ఎం.సి.61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమేనని, వాటిని సమంగా స్వీకరిం చాలని అన్నారు. ముఖ్యంగా మహిళా క్రీడాకారులతో దేశానికి కీర్తి ప్రతిష్టలు వస్తు న్నాయని, అందుకే వీటిని నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జిల్లా వృత్తి విద్యా అధికారి ఎన్. బెన్నస్వామి మాట్లాడుతూ - ఇటువంటి క్రీడా ఉత్సవాల వల్ల యువతలో ఉత్సాహం వెల్లి విరుస్తుందని టీమ్ వర్క్ అలవడుతుందని, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు.

సమావేశంలో జూనియర్ కళాశాలల గేమ్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రాంబాబు, సెయింట్ ఆన్స్ నార్తరన్ అసిస్టెంట్ ప్రోవిన్షియల్ సిస్టర్ సలీన, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా సమావేశం లో మాట్లాడారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి సమావేశానికి అధ్యక్షత వహించగా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రీడా ఉత్సవాలకు 47కళాశాలల నుంచి 750 మంది విద్యా ర్థినులు వందకు పైగా అధ్యా పకులు పాల్గొ న్నారు. ప్రారంభ సమావేశ అనంతరం కబడ్డీ, ఖో ఖో, త్రోబాల్, వాలీబాల్, టెన్ని కోయిట్‌లలో క్వార్టర్ ఫైనల్స్ సెమీ ఫైనల్స్ నిరహించబడ్డాయి. శనివారం నాడు ఫైనల్స్ నిర్వహించబడతాయి.



### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి
### మార్గశిర రాట మహోత్సవ కార్యక్రమం ప్రారంభించిన

**వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ,**
**వెనుకబడిన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్**





**విశాఖపట్నం (విజయభాను న్యూస్)** : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవం లో భాగంగా శుక్ర వారం దేవస్థానం వారు దేవస్థానం వద్ద అమ్మవారికి రాట మహోత్స వాన్ని ప్రారం భించడం జరిగింది. అందులో భాగంగా శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి చిల్లర వర్తక సంక్షేమ సంఘం మరియు శ్రీ కనక మహాలక్ష్మి చిల్లర వర్తక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో అమ్మ వారు ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం మహిళలకు చీరలు, జాకెట్ ముక్కలు పంపిణీ చేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుంది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ అలాగే విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అమ్మవారికి పూజలు చేయించి అనంతరం మహిళలకు చీరలు, తాంబూలాలు నిమిత్తం జాకెట్ ముక్కలు సుమారు 500 మందికి అంద జేయడం జరి గింది. ఈ యొక్క కార్యక్రమంలో సి.హెచ్ వెంకటేశ్వర రావు, కోటా రమేష్, కస్తూరి ఈ.లక్ష్మి, పి.సత్య నారాయణ, వెంకట అప్పారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కౌన్సిల్ లో రగడ

- అభివృద్ధి పై ప్రశ్నించిన జీవీఎంసీ బీజేపీ మహిళ కార్పొరేటర్ గంకల కవిత కు అవమానం
- ప్రశ్నించినందుకు మహిళా కార్పొరేటర్ అని చూడకుండా మార్షల్స్ తో ఈడ్చుకెళ్లిన వైనం
- వైసీపీ అరాచకాలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం - క్షమాపణ చెప్పాలని మేయర్ ఆదేశాలు
- అభివృద్ధికి నోచుకోని 48వ వార్డ్ ప్రజలకు మీరు క్షమాపణ చెప్పాలని గంకల డిమాండ్
- 48వ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టండి - సాష్టాంగ నమస్కారం చేస్తా
- గంకల కవితను కౌన్సిల్ నుంచి సస్పెండ్ చేసిన మేయర్





విశాఖపట్నం (విజయభాను న్యూస్): శుక్రవారం నాడు జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.కౌన్సిల్ సమావేశంలో 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు వార్డ్ అభివృద్ధి పై ప్రశ్నించారు. తన వార్డులో అభివృద్ధి పనులు జరగడం లేదని,వార్డులో శంకుస్థాపనలు చేసి పనులు ఎందుకు చేయరు అని అధికారులను,అధికార పార్టీ నాయకులపై 48వ వార్డు బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత ఫైర్ అయ్యారు. రూ.1.5కోట్లతో పనులు అన్నారు.ఎక్కడ చేశారో చెప్పండంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో జీవీఎంసీలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం మొత్తం స్తంభించిపోయింది.తన వార్డులో పనులేవీ జరగడం లేదని ఆవేదన చెందిన కవితను తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు.ఆమె అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా పలువురు అధికారులు తప్పించుకున్నారు.పెరిగిన ఇంటి పన్నులు,చెత్త పన్నులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,రిటనింగ్ వాల్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని,స్టాండింగ్ కమిటీ వారు ఏకధోరణితో కొన్ని వార్డులకు మాత్రమే నిధులు కేటాయించడం,ముఖ్యంగా కొండవాలు ప్రాంతపు పర్యటన కూడా చేయకపోవడం పై అంతరాయం ప్రకటించాలని ఆమె డిమాండ్ చేసారు.దీంతో మేయర్ కలుగ చేసుకుని గంకల కవిత తక్షణమే తన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవాలని మేయర్ హెచ్చరించారు.48వ వార్డులో అభివృద్ధి పనులు చేపడితేనే తాను తన వాఖ్యలు ఉపసంహరించుకుంటా అని మొండికేశారు. అంతే కాకుండా అన్ని పార్టీలని ఒకేలా చూడకుండా పనులకు ఆదేశించకుండా ఉన్న వాళ్లే తనకు,వార్డ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,అభివృద్ధి చేస్తే తను నేరుగా వచ్చి సాష్టాంగ నమస్కారం చేస్తానని అన్నారు.అయినప్పటికి

గంకల కవిత అప్పారావు ప్రశ్నకు సమాధానం చెప్పకుండా మున్సిపల్ యాక్టు 89ప్రకారం కవిత ను సస్పెండ్ చేస్తున్నట్టు మేయర్ ప్రకటించారు.అయితే వెంటనే కవిత స్పందించి మేయర్ తీరు పట్ల మేయర్ డౌన్ డౌన్ అంటూ పోడియం ఎదుట ఆందోళనకు దిగి బైఠాయించారు.దింతో అనంతరం మార్షల్స్ ను పిలిచి గంకల కవితను ప్రశ్నించినందుకు మహిళా కార్పొరేటర్ అని చూడకుండా మార్షల్స్ తో ఆమెను బయటకు ఈడ్చుకు వెళ్లారు.ఈ సందర్భంగా వైసీపీ అరాచకాలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని నేటి కౌన్సిల్ తీరు నగరమంతా చూస్తుందని,కౌన్సిల్ తీరును కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ పెద్దలతో చర్చించామని అన్నారు.ఇందులో భాగంగా 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్,టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస రావు,సిపిఎం నేత గంగారావు మేయర్ తీరు పట్లఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కార్పొరేటర్ పట్ల మార్షల్స్ వ్యహరించిన తీరు సబబు కాదన్నారు. దీంతో కొద్దిసేపు తోపులాట చోటు చేసుకుంది. చివరకు మార్షల్స్ దూకుడుగా వ్యవహరించి కవితను బయటకు తీసుకు వెళ్లిపోయారు.




# ప్రకృతి సంపదను దోచుకుంటున్నారు

- ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు.
- రాష్ట్ర ప్రజల మైండ్ డైవర్షన్ చేయడానికి అక్రమ కేసులు
- రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు

విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జో న్ 1 ఎస్సీ సెల్ కార్యవర్గంతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ సమావేశం అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్ ఎస్ రాజు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకృతి సంపదను దోచుకుతుంటున్నారు, ప్రజల మధ్య కులచిచ్చు రేపు తున్నారు, అడిగితే అక్రమ అరెస్టులు చేస్తున్నారు, దొంగ మైనింగ్లు చేస్తున్నారు, ఒకటి కాదు రాష్ట్రాన్ని ఎంతవరకు నాశనం చేయాలో సమూలంగా అతని పరిపాలనతో నాశనం చేస్తున్నాడు జగన్మోహన్ రెడ్డి. పొలిట్ బ్యూరో సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు అయినటువంటి చింతకాయల అయ్యన్నపాత్రుడు ని అక్రమంగా అరెస్టు చేయడం ఆఖరికి కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఆయన తప్పేమీ లేదని తెలిసి ఈ ప్రభుత్వం పన్నిన వ్యూహా%శీ% నెగ్గకపోవడం ఇవన్నీ పొలిటికల్ డైవర్షన్ వివేకానంద రెడ్డి హత్యకు తమ కుటుంబ సభ్యులే కారణమని స్వయంగా ముఖ్యమంత్రి చెల్లి అయినటువంటి షర్మిల వాంగ్మూలం ఇవ్వడం దానిని ప్రజలకు తెలియకుండా ఉండడానికి డైవర్ట్ చేసి తెలుగుదేశంలో ఒకలైనటువంటి అగ్ర నాయకున్ని అరెస్టు చేస్తే తెలియకుండా ఉంటాది అనీ నెపంతో అరెస్టు చేశారు ఇంకా ఈ జగన్మోహన్ రెడ్డి ఎస్సీలకు ఏమి న్యాయం చేశాడు ఎస్సీలకు చెందాల్సిన నిధులు విడుదల చేయలేదు ఎస్సీల మీద అత్యాచారాలు ఈ ప్రభుత్వంలో ఎక్కువయ్యాయి ఎస్సీల యొక్క హత్యలు ఎక్కువయ్యాయి ఇంతమంది ఎస్సీ ఓట్ల మీద గెలిచిన ఈ ముఖ్యమంత్రి కి ఎస్సీలు అంటే చులకన భావం అని ఆయన అన్నారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు యం స్ రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో,విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి నజీర్, విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, కొంఢ్రు అఖిల్ , విశాఖ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమురి గోవింద్, ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్, ఈతలపాక సుజాత, పొడుగు కుమార్, నీలాపు జోగి, పి రాజప్ప, ఎస్ గాంధీ, వై మల్లిబాబు, గాడి సత్యం,ముక్కు ఆదినారాయణ,బి గంగాధర్,విలియం కేరి,పతివాడ రాంబాబు, అధిక సంఖ్యలో ఎస్సీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కపాలభాతితో కాంతివంతమైన ఆరోగ్యం

కపాలభాతి ప్రాణాయామం ఆడవారికి అనేక సమస్యల నుండి బయట పడటానికి చాలా సహాయపడుతుంది. ఒక నిర్దిష్ట సమయంలో అనేక భంగిమలను సాధన చేయవచ్చు. కపాలభాతి అనే పదం సంస్కృతం నుండి వచ్చింది. కపాల అంటే మస్తిష్కం అని,భాతి అంటే కాంతి లేదా మెరుపు అని అర్థం. ఈ భంగిమను అనుసరించటం ద్వారా చర్మంలో మెరుపు మరియు తాజాదనాన్ని గమనించవచ్చు.ఈ మార్పు అనేది ఒక్క రాత్రిలో రాదు. దీనిని సాధించటానికి చాలా కష్టపడాలి. యోగా వ్యాయామాలు శ్వాస నియంత్రణ మరియు సంతులనం నిర్వహణలో సహాయపడి శరీర అభివృద్ధిలో ముఖ్యమె%న పాత్రను పోషిస్తాయి. ప్రాణాయామం శ్వాసతో సంబంధం కలిగి ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు, ఆత్మలను అందిస్తుంది. ఈ శక్తివంతమైన భంగిమ ప్రాథమికంగా చైతన్యాన్ని నింపటంలో సహాయపడి, వ్యవస్థకు ఒక టానిక్ వలే పనిచేస్తుంది. అందువల్ల ఈ ప్రాణాయామం వల్ల కపాలం శ్వాసలో మెరుస్తూ మంచి శ్వాస తీసుకుంటుంది. నిర్దిష్ట సమయంలో కపాలభాతి వ్యాయామాన్ని సాధన చేయటం ద్వారా కాపాలానికి మంచి శ్వాసను అందించవచ్చు.



కపాలభాతి టెక్నిక్ నిర్వహించటానికి దశలు:

1. ఈ భంగిమను ప్రారంభించటానికి మీరు ఒక సౌకర్యవంతమైన స్థానంలో కూర్చోవాలి. అలాగే వెన్నెముకను నిటారుగా ఉంచి,ఉదరాన్ని సాధ్యమైనంత వరకు సౌకర్యవంతంగా ఉంచాలి.
2. మోకాళ్ళపై చేతులను ఉంచాలి. మోకాళ్ళ మీద అరచేతులను ఉంచాలి.
3. పొట్ట కింద బాగంలో దృష్టి పెట్టాలి. మంచి పరిపూర్ణత సాధించడానికి అరచేతులను మోకాళ్ళ మీద నుంచి పొట్ట కింద బాగంలో పెట్టి, ధ్యానం చేయాలి.
4. ఇప్పుడు ముక్కు రెండు రంధ్రాల ద్వారా లోతె%న శ్వాసను తీసుకోవాలి.
5. ఇప్పుడు అరచేతులతో పొట్టను శాంతంగా నొక్కి శ్వాసను నియంత్రించాలి.
6. గాలిని పీల్చటం ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. అందువల్ల గాలిని వదిలే క్రమం మీద దృష్టిని కేంద్రీకరించాలి.
7. మొదట 60 నుంచి 70 శ్వాసలతో ప్రారంభించాలి. ఆ తర్వాత 95 నుంచి 105 వరకు నిదానంగా పెంచుకుతూ వెళ్ళాలి. ఊపిరి అడ నట్టు అన్పిస్తే, ఆపి సాధారణ శ్వాస తీసుకోని మరల ప్రారంభించ వచ్చు.
8. ఈ ఆసనం వేసేటప్పుడు నోరు,ముక్కు రెండు అవయవాలు పనిచే స్తాయి. ముక్కు గాలి పీల్చుకోవటానికి మరియు నోరు గాలిని వదల టానికి సహాయపడుతుంది.

ప్రతి రోజు 15 నుంచి 20 నిమిషాల పాటు చేస్తే మంచి పలితం కనపడుతుంది.

ఈ ఆసనం వలన కలిగే ఇతర ప్రయోజనాలు: సైనస్ ,ఊపిరితిత్తులు మరియు శ్వాస వ్యవస్థను శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అలెర్జీలకు వ్యతిరేకంగా పోరాడటానికి అవసరమె%న శక్తిని ఇస్తుంది. ఉదర కండరాలు మరియు డయాఫ్రాగమ్ కు శక్తినిస్తుంది.

ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును క్రమపరుస్తుంది. జాగ్రత్తలు గుండె సమస్యలు,ఉబ్బసం, అధిక రక్తపోటు, హెర్నియా ఉన్నవారు మరియు గర్భిణీ స్త్రీలు ఈ ఆసనానికి దూరంగా ఉండటం మంచిది. ఈ భం గిమ ఆరోగ్యకరమైన జన నేంద్రియ వ్యవస్థకు అద్భు తంగా పనిచేస్తుంది. పున రుత్పత్తి కోసం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ భంగిమలను పుస్త కాల్లో చదివి లేదా ఫొటోలను చూసి చేయకూడదు. గురువు దగ్గర నేర్చుకొని మాత్రమే చేయాలి.

# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రొటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రొటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి. దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది. అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు.

# పిల్లలపై న్యుమోనియా నీడలు



పిల్లలపై న్యుమోనియా నీడలు కమ్ముకుంటున్నాయి. కరోనాకు చలి ప్రభావం తోడవ్వడంతో ఈ వ్యాధి చిన్నారులను గడగడలాడిస్తున్నది. ముఖ్యంగా ఈసారి చలితీవ్రత అధికంగా ఉండటంతో పిల్లల్లో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నట్లు నిలోఫర్ చిన్నపిల్లల విభాగాధిపతి ప్రొఫెసర్ ఉషారాణి తెలిపారు. చలి పులి పంజా విసురుతున్నది. చిన్న పిల్లలను న్యుమోనియా వెంటాడుతున్నది. కరోనాకు చలి ప్రభావం తోడవ్వడంతో న్యుమోనియా కోరలు సాచుతున్నది. ఇప్పటికే నగరంలో 30శాతం మంది చిన్నారులను ఈ వ్యాధి వెంటాడుతున్నది. ప్రతిరోజు నిలోఫర్ దవాఖానకు దాదాపు 80మంది చిన్నారులు న్యుమోనియాతో బాధపడుతూ చికిత్స నిమిత్తం వస్తున్నారు. కేవలం నిలోఫర్ లోనే ఇలా ఉంటే నగర వ్యాప్తంగా ఉన్న దవాఖానల్లో కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. అయితే తల్లిదండ్రులు వ్యాధి తీవ్రత ముదరక ముందే వైద్యులను సంప్రదించాలని, నిర్లక్ష్యం చేస్తే పిల్లల ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. తల్లిపాలతో న్యుమోనియాను అడ్డుకోవచ్చని సూచిస్తునా

పిల్లలకు సంబంధించిన వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైనది న్యుమోనియానే అని, దీనివల్లనే 5 ఏండ్లలోపు పిల్లల్లో మరణాల రేటు అధికంగా ఉంటుందన్నారు. ఈ వ్యాధి వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 2.5 మిలియన్ల మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని డబ్ల్యూహెచ్ఓ గణాంకాల ద్వారా తెలుస్తున్నది. గ్రేటర్‌లో 30శాతం మంది పిల్లలు ఈ న్యుమోనియా వ్యాధితో బాధపడుతున్నట్లు ఐఏపీ(ఇండియన్ అకాడమి ఆఫ్ పీడియాట్రిక్)వర్గాలు చెబుతున్నాయి. నగరంలోని నిలోఫర్ దవాఖానకు ప్రతిరోజు ఓపీ కోసం సుమారు 500మంది రోగులు వస్తే వారిలో 50నుంచి 80కేసులు న్యుమోనియాకు సంబంధించి ఉంటున్నట్లు నిలోఫర్ ఓపీడీ ఇన్‌చార్జి, ఆర్ఎంఓ డాక్టర్ రమేశ్ దాంపురి తెలిపారు. వీరిలో రోజుకు సుమారు 10నుంచి 12మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని చికిత్స అందిస్తుండగా, మిగిలిన వారికి ఓపీలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

ఇది కేవలం నిలోఫర్ దవాఖానకు సంబంధించిన లెక్కలు మాత్రమేనని తెలిపారు. ఇక చిన్నపిల్లలకు సంబంధించిన క్లీనిక్‌లు, దవాఖానల్లో ఈ కేసులు అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. అమెరికా వంటి దేశాల్లో ఇన్‌ఫ్లుయంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌సీవీ)వంటి వైరస్‌లతో న్యుమోనియా సంక్రమిస్తే మన దేశంలో ట్యూబర్‌కిలోసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా ఎక్కువ సంక్రమిస్తుందని వైద్యులు తెలిపారు. పిల్లల్లో న్యుమోనియా వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ప్రమాదస్థాయికి చేరుకుంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాధిపై ప్రజల్లో అవగాహణ లేకపోవడంతో రోగుల సంఖ్య, మరణాల సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2009 నుంచి ప్రతి ఏటా నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినంగా పరిగణిస్తున్నారు.

**ఎలా సోకుతుంది?**

బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్‌లతో పాటు ఇన్‌ఫ్లూయెంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌సీవీ)ల వల్ల న్యుమోనియా వ్యాధి సోకుతుంది. స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియాతో కూడా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. న్యుమోనియాలో రెండు రకాలు ఉన్నాయి.

1. బ్యాక్టీరియాతో వచ్చే న్యుమోనియా 2. వైరల్ ఇన్ఫెక్షన్స్. అంటే సమాజంలో కలిగే మార్పుల వల్ల వచ్చే న్యుమోనియా. దీన్ని కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియా అంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, ఇన్ఫెక్షన్‌ల వల్ల వస్తుంది. దవాఖానల్లోని ఇన్ఫెక్షన్‌ల వల్ల వచ్చే న్యుమోనియాను హెల్త్‌కేర్ అసోసియేటెడ్ న్యుమోనియా అంటారు. ఇది దవాఖానల్లో చేరినప్పుడు అక్కడి ఇన్ఫెక్షన్‌లు లేదా ఇన్‌ఫ్లుయంజాతో బాధపడే వారి నుంచి సోకుతుంది. ముఖ్యంగా 5సంవత్సరాల లోపు పిల్లలకు, హెచ్‌ఐవీతో బాధపడే పిల్లలకు ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు.

**వ్యాధి లక్షణాలు** నిమిషానికి 30సార్లకంటే ఎక్కువసార్లు శ్వాస తీసుకోవడం

- పొత్తికడుపు, ఛాతిలో నొప్పి
- నోటి చుట్టూ చర్మం
- నీలిరంగుకు మారడం
- పక్కలు ఎగేయడం%అ% ఆయాసం
- తీవ్రమైన జ్వరం
- ఊపిరి పీల్చుకోవడంలో అస్వస్థత
- దగ్గు

న్యుమోనియాను అడ్డుకునే వ్యాక్సిన్‌లు ఇవే

- బీసీజీ
- పెంటావ్యాక్
- హిబ్
- న్యుమోకోకల్
- మిజిల్స్
- ఫ్లూ షాట్

65 ఏండ్లు దాటిన వారికి ప్రమాదమే..

ప్రపంచంలో శిశువులు, వృద్ధుల మరణాలకు పెద్ద ఎత్తున కారణమవుతున్న అతి పెద్ద సంక్రమిత వ్యాధుల్లో న్యుమోనియా ఒకటి. ఊపిరితిత్తుల్లో నీరు చేరి బాధితులకు ఊపిరందని పరిస్థితి తలెత్తుతుంది. 65ఏండ్ల వయస్సు దాటిన వారికి రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల ముప్పు అధికంగా ఉంటుంది. పొగాకు, మద్యం సేవించే వారు చలి కాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తి స్థాయి చికిత్స అందుబాటులో ఉంది. - డాక్టర్ రఘుకాంత్, పల్మనాజిస్టు, మెడికవర్ ఆస్పత్రి.

తల్లిపాలతో న్యుమోనియాను అడ్డుకోవచ్చు

సాధారణంగా తల్లిపాలతో బిడ్డలో రోగ నిరోధక శక్తి స్వతహాగా పెరుగుతుంది. తల్లిపాలు తాగిన పిల్లల్లో న్యుమోనియాను ఆరుసార్లు అడ్డుకునే శక్తి శిశువులో ఉంటుంది.

ప్రభుత్వం టీకాలను పిల్లలకు పూర్తి ఉచితంగానే ఇస్తుంది. వ్యాక్సినేషన్ 80శాతం దాటితే న్యుమోనియా బారినుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. చల్లగాలి, పొగ, పెద్దవారిలో ఉన్న ఇన్ఫెక్షన్స్ ద్వారా పిల్లలకు న్యుమోనియా సోకుతుంది. 5 ఏండ్లలోపు వయస్సుగల పిల్లల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. గతంలో ప్రధానిని కలిసినప్పుడు న్యుమోకోకల్‌ను ప్రభుత్వ టీకా షెడ్యూల్‌లో చేర్చాలని కోరాను. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రారంభదశలోనే హాస్పిటల్‌కు తీసుకువస్తే 99శాతం నయం చేయవచ్చు. ఆలస్యమైతే ప్రమాదం.

# దైవారాధనలో రాగి పాత్ర

ఈ రోజుల్లో కూడా పూజాది కార్యక్రమాలకి వెండి, బంగారు పాత్రలు ఉపయోగించే వారు లేకపోలేదు. అయితే ఒకప్పటికంటే ఇప్పుడు అలాంటివారి సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇక మధ్యతరగతి వారు కూడా ఇత్తడి - రాగి పాత్రలను వాడటం చాలావరకు తగ్గించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎవరి ఇంట్లో చూసినా స్టీలు పాత్రలే దర్శనమిస్తున్నాయి. పూజకి ఉపయోగించే అన్ని రకాల పాత్రలు నేడు స్టీలులోనే కనిపిస్తున్నాయి. నగిషీ కారణంగా స్టీలు ... ఇనుము అనే భావన కలగనీయదు. ఈ కారణంగానే దీని వాడకం అంతకంతకూ పెరుగుతూపోతోంది.అయితే ఇటు ఆరోగ్యపరంగాను ... అటు ఆధ్యాత్మిక పరంగాను స్టీలు పాత్రలను వాడకూడదని శాస్త్రం చెబుతోంది.

**పూజలకు స్టీల్ పనికిరాదు:**

స్తోమత వుంటే వెండి - బంగారం, లేదంటే ఇత్తడి - రాగి పాత్రలను వాడటమే అన్ని విధాలా మంచిదని చెబుతోంది. స్టీలు ( ఇనుము) శని సంబంధమైన లోహం కనుక, దానికి బదులుగా ఇతరలోహాలతో చేసిన పాత్రలను మాత్రమే పూజకు వాడాలనీ, అప్పుడే ఎలాంటి దోషాలు లేని పరిపూర్ణమైన ఫలితాలను పొందవచ్చని స్పష్టం చేస్తోంది.

**రాగితో ఆరోగ్యం బోలెడు:**

గతంలో రాగి చెంబు, రాగి బిందె, రాగి గ్లాసు, రాగి ప్లేటు ఇలా ఎక్కువగా రాగి వస్తువులనే వాడే వారు. కాని నేడు ఫ్యాషన్ ఎక్కువయ్యి ప్లాస్టిక్ వచ్చిపడింది. దాంతో రాగి పాత్రల వాడకం బాగా తగ్గిపోయింది. నీళ్ళు తాగాలంటే ప్లాస్టిక్ బాటిల్స్, లంచ్ బాక్సులు కూడా ప్లాస్టికే. నేటి ఇళ్ళు మొత్తం ప్లాస్టిక్ సామానుల మయమైపోయాయి. అయితే రాగి పాత్రలు వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగిలో యాంటి బ్యాక్టిరియల్ నేచర్ ఉంటుంది. రాగితో చేసిన పాత్రలలో సూక్ష్మ క్రిములు చేరే అవకాశం ఉండదు. కాబట్టి ఇందులో నిల్వచేసే పదార్థాలు చెడిపోయే అవకాశాలు చాలా తక్కువ. మనకి వచ్చే చాలా రోగాలకి నీటి కాలుష్యం ముఖ్యమైన కారణం. రాగి పాత్రలలో నీళ్ళు ఉంచితే అందులో క్రిములు చేరే అవకాశం చాలా అరుదు. అందుకే పాత రోజుల్లో రాగి బిందెలు వాడేవారు.

చెవులు కుట్టినప్పుడు కూడా చిన్న పిల్లలకి కొన్ని చోట్ల మొదటిసారి రాగి తీగలు చుడతారు. ఎందుకంటే పుండు పడకుండా ఉండటానికి. రాగికి వున్న ఆంటి బ్యాక్టిరియల్ లక్షణం పిల్లలకు ఆ ప్రమాదం రాకుండా చేస్తుంది.

గతంలో నీళ్ళు వేడి చేసుకోవడానికి రాగితో చేసిన బాయిలర్లు వాడే వాళ్ళు. ఇందులో వేడి చేసిన నీరు వాడడం వల్ల చర్మ సంబంధిత రోగాలు కూడా తగ్గేవని రుజువు చెయ్యబడ్డాయి.

రాగి చెంబులో రాత్రి నీరు వుంచి పగలు నిద్ర లేవగానే తాగితే చాలా చాలా మంచిది. అలా తాగితే కడు పులో వున్న చెడు అంతా మూత్రం ద్వారా బయటకి వచ్చేస్తుందట. ఈ అలవాటు వల్ల గ్యాస్, కిడ్నీ, లివర్ సమస్యలు కూడా తగ్గిపోతాయి. బ్రిటిష్‌కి చెందిన ఒక యూనివర్సిటీ వాళ్ళు కూడా రాగిపాత్రలలో ఉంచిన నీటిపై పరిశోధన జరిపి పైన పేర్కొన్న విషయాలు నిజమని నిరూపించారు.

**పరగడుపున రాగి పాత్రలో నీళ్లు:**

రాత్రి రాగి చెంబులో మంచి నీళ్ళు వుంచి పరగడుపున తాగితే హాయిగా జీవించవచ్చు. రాత్రి నిద్ర పోయేముందు అర లీటర్ నుండి లీటర్ ఉండే రాగి చెంబు నిండా మంచినీళ్ళు పోసి మంచం పక్కనే పెట్టుకోవాలి ఉదయం నిద్ర లేచి లేవగానే రెండు సార్లు పుక్కిలించి ఊసి ఆ రాగి చెంబులోని నీళ్ల తాగాలి . దీనివల్ల 15 నిమిషాల నుండి అర గంటలోపు సుఖ విరోచనం అవుతుంది. గ్యాస్, కడుపుబ్బరము, కడుపులో మంట, మలబద్ధకం, తేపులు, మొదలైన బాధలన్నీ ఈ అలవాటుతో ఎటువంటి ఔషదాలు వాడే పని లేకుండా పూర్తిగా తగ్గిపోతాయి.

# సింహాచలం కొండ రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

- రాజకీయాలకతీతంగా నిర్మాణ పనులు చేపట్టాలి
- శారదాపీఠం ఆశయం నెరవేరింది
- శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి వెల్లడి





విశాఖపట్నం(విజయభాను న్యూస్) : సింహాచల భూముల ఆక్రమణలను నిరోధించడానికి శారదాపీఠం నిరంతర పోరాటం చేస్తోందని విశాఖ శ్రీ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి చెప్పారు. సింహాచలం కొండపై ఉన్న అరుదైన జంతుజాలాన్ని పరిరక్షించడం, అరుదైన వృక్ష జాతులను కాపాడడం కోసం సుమారు 25 కోట్ల రూపాయల వ్యయంతో చినగదిలి నుంచి, జ్ఞానానంద ఆశ్రమం వరకు సింహాచలం కొండ చుట్టూ 4.15 కిలోమీటర్ల నిడివిగల ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి స్వరూపానందేంద్ర సరస్వతి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో స్వామి మాట్లాడుతూ సింహాచలం కొండ చుట్టూ ఉన్న ప్రాంతం చాలాకాలంగా ఆక్రమణలకు గురవుతోందని 575 ఎకరాల్లో ఉన్న ఈ కొండవాలు ప్రాంతాన్ని కాపాడాలని జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే తాను సూచించానని అన్నారు. ఆక్రమణల నిరోధంతోపాటు, పంచ గ్రామాల సమస్య కూడా పరిష్కారం కావాలని శారదాపీఠం చాలాకాలంగా కోరుకుంటోందని ఆ కోరిక నేడు కార్యరూపం దాలుస్తోందని స్వామి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు నిత్యం సింహాద్రి అప్పన్న దర్శనానికి వస్తుంటారని, భక్తుల మనోభావాలతో పాటు, స్వామివారి ఆస్తులను కాపాడే ప్రభుత్వాలు నిలకడగా ఉంటాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ కార్యక్రమం రెండేళ్లలో పూర్తి కావాలని, దీనిని స్వామి భక్తులకు అంకితం చేస్తామని స్వరూపనదేంద్ర తెలియజేశారు. ఈ రక్షణ గోడ విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అన్నారు. ఈ రక్షణ గోడ నిర్మాణానికి ఎంపీ విజయసాయిరెడ్డి విశేష కృషి చేశారని అన్నారు.

ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఈ గోడ నిర్మాణానికి, ఎంపీ లాడ్స్ నుంచి ఐదు కోట్ల రూపాయలు కేటాయించానని, అలాగే అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మూడు కోట్ల రూపాయలు కేటాయించారని, మరో 16 కోట్ల రూపాయలను వివిధ కంపెనీల నుంచి సిఎస్ఆర్ నిధుల కింద సేకరించి త్వరితగతిని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే సింహాచలం కొండ చుట్టూ ఉన్న గోడ అక్కడక్కడ దెబ్బతిందని, దాని మరమ్మతు పనులను కూడా చేపడతామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి వీఎంఆర్డిఏ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సింహాచల భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఎంపీ మాధవి, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మేయర్ హరి కుమారి, వీఎమ్ఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, అదీప్ రాజ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కలెక్టర్ మల్లికార్జున, ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.




## పీఎం,సీఎం విశాఖ పర్యటనను విజయవంతం చేయండి

- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కెకె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): ఈనెల 11 ,12 తేదీల్లో విశాఖపట్నం విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ పర్యటనను విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోగల కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, అల్లు శంకర్రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్స్, సార్ పిల్లి గోవింద్, బర్కత్ అలీ, మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు.




*విశ్వవిద్యాలయం తన పరిశోధన మరియు విద్యా కార్యక్రమాలను జాతీయ మరియు అంతర్జాతీయంగా సమాజంలోని వర్గాలకు విస్తరించడానికి పరిశ్రమ మరియు ప్రభుత్వేతర సంస్థలతో సహకరిస్తుందని అన్నారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌తో శుక్రవారం జరిగిన అవగాహన ఒప్పందంపై సంతకాలం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రా యూనివర్శిటీ మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఈరోజు ఇక్కడ ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.*

## విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి



పెందుర్తి (విజయభాను న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి శుక్రవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలోని ఇతర దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.



## శివకేశవులకు ప్రీతికరమైనది కార్తీక మాసం

- గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ పివిఆర్



అల్లిపురం (విజయభాను న్యూస్): సంవత్సరంలో వచ్చే అన్ని మాసాలలో కన్నా కార్తీక మాసం శివకేశవులకు ప్రీతికరమైనదని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కార్తిక ఏకాదశి సందర్భంగా అల్లిపురం వెంకటేశ్వర మెట్ట వద్ద శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహోత్సవాలు, గౌరీ సేవా సంఘం 75వ వార్షికోత్సవాలలో పాల్గొని గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ పివిఆర్ ను ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం ఘనంగా సత్కరించారు. ఈ ప్రాంగణంలో అయ్యప్ప మాల, శివమాల, భవాని మాల వేసుకున్న భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పివిఆర్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన కార్తీక మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో వివిధ మాల ధారణ స్వాములకు నిత్య అన్నదాన ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం చైర్మన్, సభ్యులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్రభారత్, హైవే వెంచర్స్ డైరెక్టర్ చింతాడ ఢిల్లీ శ్వరరావు, బోడ్డేటి ప్రసాదు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com